
సాక్షి గుంటూరు

బుధవారం । 19 । జూలై । 2023



సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్ : నాగార్జున సాగర్ నీటి మట్టం మంగళవారం 517.80 అడుగుల వద్ద ఉంది. ఎస్ఎల్‌బీసీకి 1,350 క్యూసెక్కులు విడుదలవుతోంది.



డీసీసీబీ పాలకవర్గం పొడిగింపు

కొరిటెపాడు : డీసీసీబీ పాలకవర్గం పదవీ కాలం ఆరు నెలల పాటు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. డీసీసీబీ చైర్మన్‌గా లాల్‌పురం రాము కొనసాగనున్నారు.

ఇన్‌చార్జి డీఎంహెచ్‌ఓగా రత్నమన్మోహన్



గుంటూరు మెడికల్ : డీఎంహెచ్‌ఓ అమర్తలూరి శ్రావణ్‌బాబు బుధవారం నుంచి సెలవు పెట్టడంతో డాక్టర్ చుక్కా రత్నమన్మోహన్‌ను ఇన్‌చార్జిగా నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

న్యూస్‌రీల్

పారామెడికల్ ప్రొవిజనల్ మెరిట్ లిస్టు విడుదల

గుంటూరు మెడికల్: గుంటూరు జీజీహెచ్‌లో పారామెడికల్ కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న వారి ప్రొవిజనల్ మెరిట్ లిస్టును మంగళవారం విడుదల చేశామని డీఎంహెచ్‌ఓ డాక్టర్ అమర్తలూరి శ్రావణ్‌బాబు తెలిపారు. ప్రొవిజనల్ మెరిట్ లిస్టులో ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 21వ తేదీ సాయంత్రం 5 గంటల్లోపు ఆన్‌లైన్‌లో తెలియజేయాలన్నారు. ప్రొవిజనల్ మెరిట్ లిస్టును గుంటూరుఏపీ.ఇన్/ఎంహెచ్2023 వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు.

ఏసీబీకి చిక్కిన వాణిజ్యపన్నుల శాఖ ఏఈఓ




నగరంపాలెం(గుంటూరు వెస్ట్) : వాణిజ్య పన్నుల శాఖ గుంటూరు బ్రాడీపేట సర్కిల్ సహాయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (ఏఈఓ) టి.నాగప్రసాద్ రూ.15 వేలు లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు చిక్కారు. తమిళనాడుకు చెందిన ఓ కంపెనీ నిర్వాహకులు ఈ నెల 14 నుంచి 17 వరకు గుంటూరులో ఫర్నీచర్ ఎక్స్‌పో నిర్వహించారు. ఏఈఓ నాగప్రసాద్ అక్కడికి వెళ్లి అడ్వాన్స్ ట్యాక్స్ చెల్లించలేదని, ఫార్మాలిటీ ఉంటుందని వారిని బెదిరించాడు. రూ.30 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. దీంతో ఫర్నీచర్ ఎక్స్‌పో నిర్వాహకులు వెంకటేష్ సుందర రాజన్ సోమవారం రాత్రి రూ.15 వేలు నాగప్రసాద్‌కు ఇచ్చారు. మంగళవారం వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయంలోనే ఆయనకు మరో రూ.15 వేలు ఇస్తుండగా ఏసీబీ అధికారులు వలపన్ని పట్టుకున్నట్లు ఏసీబీ గుంటూరు ఏఎస్పీ మహేంద్ర మత్తే తెలిపారు. ఫర్నీచర్ ఎక్స్‌పో నిర్వహణ కోసం అడ్వాన్స్ ట్యాక్స్‌కు సంబంధించి కంపెనీ నిర్వాహకులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారని, అయినా లంచం కోసం నాగప్రసాద్ బెదిరించారని చెప్పారు.

యార్డుకు 34,482 బస్తాల మిర్చి రాక



కొరిటెపాడు(గుంటూరు): గుంటూరు మార్కెట్ యార్డుకు మంగళవారం 34,482 మిర్చి బస్తాలు రాగా, గత నిల్వలతో కలిపి ఈ–నామ్ విధానం ద్వారా 33,963 బస్తాల అమ్మకాలు జరిగాయి. నాన్ ఏసీ కామన్ రకం 334, నంబర్–5, 273, 341, 4884, సూపర్–10 రకాల మిర్చి సగటు ధర రూ.10,000 నుంచి రూ.23,000 వరకు పలికింది. నాన్ ఏసీ ప్రత్యేక రకం తేజ, బాడిగ, దేవనూరు డీలక్స్ రకాల మిర్చి సగటు ధర రూ.9,000 నుంచి రూ.26,000 వరకు పలికింది. ఏసీ కామన్ రకం మిర్చి క్వింటాలుకు రూ.11,000 నుంచి 22,000 వరకు ధర లభించింది. ఏసీ ప్రత్యేక రకాల మిర్చికి రూ. 15,500 నుంచి రూ. 25,500 వరకు ధర పలికింది. తాలు రకం మిర్చికి రూ.6,500 నుంచి రూ.14,000 వరకు ధర లభించింది. అమ్మకాలు ముగిసే సమయానికి యార్డులో ఇంకా 11,803 బస్తాల మిర్చి నిల్వ ఉన్నట్లు యార్డు ఉన్నత శ్రేణి కార్యదర్శి ఐ.వెంకటేశ్వరరెడ్డి తెలిపారు.

గ్రూప్-4 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన



గుంటూరు ఎడ్యుకేషన్: ఏపీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్–4 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన ప్రక్రియ మంగళవారం జెడ్పీ సమావేశ మందిరంలో జరిగింది. మొత్తం 57 పోస్టులకు సర్టిఫికెట్ల పరిశీలనకు పిలిచిన 134 మంది అభ్యర్థులకు 116 మంది హాజరయ్యారు. డీఆర్వో కె.చంద్రశేఖర్‌రావుతో పాటు జెడ్పీ సీఈవో జె.మోహనరావు, సాంఘిక సంక్షేమ శాఖ డెప్యూటీ డైరెక్టర్ మధుసూదనరావు, విభిన్న ప్రతిభావంతులు–వయోవృద్ధుల సంక్షేమ సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ సువార్త, డీఎంహెచ్‌వో డాక్టర్ శ్రావణ్‌బాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొని అభ్యర్థుల సర్టిఫికెట్లు పరిశీలించారు. సర్టిఫికెట్ల పరిశీలనకు హాజరైన అభ్యర్థులకు ఈనెల 20న కంప్యూటర్ స్కిల్ టెస్ట్ నిర్వహించనున్నారు.

జగనన్న తోడు.. సంతోషం నిండు

- 21,729 మందికి లబ్ధి
- రూ.23.40 కోట్ల మేర ప్రయోజనం
- హర్షం వ్యక్తం చేసిన చిరువ్యాపారులు



జగనన్న తోడు చెక్కును లబ్ధిదారులకు అందజేస్తున్న కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, జెడ్పీ చైర్మన్ హెనీ క్రిస్టినా, ఎమ్మెల్యే కిలారి రోశయ్య, ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం

గుంటూరు వెస్ట్: చిరు వ్యాపారులను వడ్డీవ్యాపారుల బారి నుంచి కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జగనన్న తోడు పథకం ఎంతో ఉపయోగపడుతోందని కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. మంగళవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 7వ విడత జగనన్న తోడు పథకం డబ్బులను బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లోకి జమ చేశారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక కలెక్టరేట్ నుంచి కలెక్టర్, ప్రజాప్రతినిధులు వర్చువల్ విధానంలో తిలకించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ లక్షల మంది చిరువ్యాపారులకు ఈ పథకం ఎంతో మేలు చేస్తోందన్నారు. 2020 నవంబర్ నుంచి ఈ కార్యక్రమం జిల్లాలో నిర్విరామంగా సాగుతోందని చెప్పారు. ప్రస్తుతం జిల్లాలో 21,729 మందికి రూ.23.40 కోట్లు అందినట్టు వివరించారు. ఈ పథకం ద్వారా గతంలో తీసుకున్న డబ్బులను సకాలంలో చెల్లించిన 27,446 మందికి రూ.48.20 లక్షల వడ్డీని కూడా లబ్ధిదారుల ఖాతాల్లోకి జమ చేసినట్టు వెల్లడించారు.

పేదల ప్రభుత్వమిది

పొన్నూరు ఎమ్మెల్యే కిలారి రోశయ్య మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ సర్కారు పేదల ప్రభుత్వమని చెప్పారు. అనంతరం కలెక్టర్, ఎమ్మెల్యే రోశయ్య, జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ మండేపూడి పురుషోత్తం, కృష్ణ బలిజ, పూసల కార్పొరేషన్ చైర్‌పర్సన్ కోలా భవాని, నెడ్‌క్యాప్ డైరెక్టర్ కొత్త చిన్నపరెడ్డి, డిప్యూటీ మేయర్ షేక్ సజీల, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి గులాం రసూల్, టూరిజం శాఖ డైరెక్టర్ పఠాన్ జమీరా బేగం, షేక్ సైదా, జిల్లా అధికారులు లబ్ధిదారులకు నమూనా చెక్కును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు.

కూరగాయల వ్యాపారం చేస్తున్నా



నేను పెద్దగా చదువుకోలేదు. నన్ను నమ్మి ఎవరూ రూపాయి కూడా ఇచ్చేవారు కాదు. జగన్‌బాబు ఇప్పిస్తున్న ఈ డబ్బుతో ఇంటి వద్దే కూరగాయలు అమ్ముకుంటున్నాను. రోజుకు రూ.300 నుంచి 400 వరకు సంపాదిస్తున్నాను. వడ్డీ భారం లేదు. కనుక ఒత్తిడి లేదు. అసలు పక్కనబెట్టి లాభం మాత్రం వాడుకుంటున్నాను.

– డి.భారతి, తోకవారిపాలెం, గుంటూరు రూరల్

పథకాలు అందాయి



కేవలం జగనన్న తోడు ద్వారా వచ్చిన డబ్బులతో పండ్ల వ్యాపారం చేస్తున్నాను. వరుసగా నాలుగో ఏడాది కూడా డబ్బులు అందాయి. వడ్డీని జగనన్నే కడుతున్నాడు. దీంతోపాటు నాకు అమ్మఒడి, ఆసరా, టిడ్కో ఇల్లు వచ్చాయి. నాన్నకు వృద్ధాప్య పింఛన్ అందుతోంది. ఒక్క మాటలో చెప్పాలంటే మా ఇంట్లో ప్రతి ఒక్కరికీ ఓ పథకం అందుతోంది.

– షేక్ షాజిదా, గుంటూరు

భవితకు ‘నవోదయ’ం

- ఆరో తరగతిలో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల
- ఆగస్టు 10 వరకు ఆన్‌లైన్‌లోనే దరఖాస్తుల స్వీకరణ
- వచ్చే జనవరి 20న ప్రవేశ పరీక్ష
- సీబీఎస్‌ఈ విధానంలో బోధన



చిలకలూరిపేట మద్దిరాలలోని జవహర్ నవోదయ విద్యాలయం

యడ్లపాడు: విద్యార్థిని విద్యతోపాటు అన్ని రంగాల్లోనూ సుశిక్షితుల్లా తీర్చిదిద్దేందుకు సులభతర మార్గం.. జవహర్ నవోదయ విద్యాలయం. ఉమ్మడి గుంటూరు జిల్లా చిలకలూరిపేట మద్దిరాలలో 35 ఎకరాల విస్తీర్ణంలో నవోదయ విద్యాలయం ఉంది. ఆరు నుంచి ఇంటర్మీడియెట్ వరకు ఉచిత విద్యను అందించే ఈ విద్యాలయాల్లో 2024–25 విద్యా సంవత్సరానికి ఆరో తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. దరఖాస్తుల స్వీకరణకు ఆగస్టు 10 చివరి తేదీ. వచ్చే ఏడాది జనవరి 20న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా వాసులైన 80 మంది ప్రతిభావంతులను ఎంపిక చేసి వారికి 6 నుంచి 12వ తరగతి వరకు సీబీఎస్‌ఈ సిలబస్‌లో ఉచిత విద్యాబోధన, వసతి కల్పిస్తున్నారు.

ప్రవేశం ఇలా...

నవోదయ విద్యాలయంలో ఆరో తరగతిలో ప్రవేశం ఉంటుంది. ప్రవేశ పరీక్షకు ఒక్కసారి మాత్రమే హాజరయ్యే అవకాశం ఉంది. మొత్తం 80 సీట్లు ఉంటాయి. ఆన్‌లైన్ ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి. విద్యార్థులు 2012 మే ఒకటో తేదీ నుంచి 2014 జూలై 31 మధ్య జన్మించి ఉండాలి. ప్రభుత్వం గుర్తించిన పాఠశాలల్లో 3,4 తరగతులు ఉత్తీర్ణులై, ప్రస్తుతం 5వ తరగతి ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో చదివే ఉమ్మడి జిల్లావాసులు మాత్రమే అర్హులు. వీరికి ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా ఉన్న 12 బ్లాకుల్లో ప్రవేశ పరీక్షను వచ్చే ఏడాది జనవరి 20న నిర్వహిస్తారు. ఒకసారి ప్రవేశం పొందిన విద్యార్థులు ఇంటర్ వరకు విద్యాభ్యాసం చేయవచ్చు. 9వ తరగతి, ఇంటర్ ప్రథమ సంవత్సరంలో మిగులు సీట్లు ఏర్పడితే లేటరల్ విధానంలో ప్రవేశ పరీక్ష ద్వారా భర్తీ చేస్తారు.

రిజర్వేషన్ విధానం..

నవోదయలో ప్రవేశానికి రిజర్వేషన్ విధానం అమలవుతుంది. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు 75 శాతం సీట్లు కేటాయిస్తారు. షెడ్యూల్ కులాలకు 15 శాతం, షెడ్యూల్ తరగతులకు 7 శాతం, దివ్యాంగులకు 3 శాతం రిజర్వేషన్ కల్పిస్తారు. ప్రవేశాల్లో బాలికలకు 33 శాతం రిజర్వేషన్ వర్తింపజేస్తారు.

పరీక్ష విధానం.. పట్టిక

100 మార్కులకు 80 ప్రశ్నలు ఉంటాయి.

పరీక్ష	ప్రశ్నల సంఖ్య	మార్కులు	వ్యవధి (ని.)లలో
మేధాశక్తి	40	50	60
గణితం	20	25	30
భాష పరీక్ష	20	25	30
మొత్తం	80	100	2 గం.

జేఈఈ, నీట్‌కు ఉచిత కోచింగ్



నవోదయలో చదివే ప్రతి విద్యార్థిని అన్ని రంగాల్లో తీర్చిదిద్దడమే ప్రధాన ధ్యేయం. విద్యాలయంలో 6 నుంచి ఇంటర్ వరకు సీబీఎస్‌ఈ (ఆంగ్ల మాధ్యమం)లో బోధిస్తాం. విద్య, వసతి అన్నీ ఉచితం. ఎన్‌సీసీ, యోగా, క్రీడా శిక్షణ ఉన్నాయి. కొత్తగా జేఈఈ, మెయిన్స్, జేఈఈ అడ్వాన్స్‌డ్, నీట్ పరీక్షలకు ఉచిత కోచింగ్ సదుపాయం ఉంది.

– ఎన్.నరసింహారావు, ప్రిన్సిపాల్ మద్దిరాల జేఎన్‌వీ, పల్నాడు జిల్లా

ఎంబీటీఎస్ పాలిటెక్నిక్ కళాశాల పరిశీలన



నాడు-నేడు పనులు పరిశీలించి అధికారులతో మాట్లాడుతున్న విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ

గుంటూరు రూరల్: నల్లపాడు గ్రామంలోని ఎంబీటీఎస్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ మంగళవారం పరిశీలించారు. కళాశాలలో జరిగిన నాడు–నేడు కార్యక్రమంలో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల డెమోను ఆయన పరిశీలించారు. అధికారులతో మాట్లాడి పనుల ప్రగతి గురించి అడిగి తెలుసుకున్నారు. నాణ్యత ప్రమాణాలు పరిశీలించి సూచనలు చేశారు. త్వరగా పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. ప్రహరీల నమూనాలు పరిశీలించారు. కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

సబ్‌కలెక్టర్ గీతాంజలి శర్మకు అవార్డు



తెనాలి: వ్యాయామ ఉపాధ్యాయిని, వితరణశీలి దివంగత మొవ్వా విజయలక్ష్మి స్మారక ద్వితీయ అవార్డును తెనాలి సబ్‌కలెక్టర్ గీతాంజలి శర్మకు ప్రదానం చేయనున్నారు. విజయలక్ష్మి వర్ధంతి రోజైన ఈనెల 20న ఉదయం 9 గంటలకు తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో ఏర్పాటయ్యే ప్రత్యేక సభలో స్థానిక ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ చేతులమీదుగా గీతాంజలి శర్మకు అవార్డును అందజేసి సత్కరిస్తారు. అనంతరం ‘విద్యార్థులు–భవిష్యత్ సవాళ్లు’ అనే అంశంపై గీతాంజలి శర్మ ప్రసంగిస్తారు. గతేడాది తొలిసారిగా ఈ అవార్డును అప్పటి సీఐడీ అడిషనల్ ఎస్పీ, ప్రస్తుత ఇంటెలిజెన్స్ ఎస్పీ కేజీవీ సరితకు బహూకరించారు. తన లక్ష్యం వేరైనప్పటికీ తల్లిదండ్రుల సూచనపై సివిల్స్‌లో నెగ్గి ఐఏఎస్‌కు ఎంపికైన గీతాంజలి శర్మ కాకినాడలో ట్రైనీ కలెక్టర్‌గా పనిచేసి, తెనాలి సబ్‌కలెక్టర్‌గా గతేడాది బాధ్యతలు స్వీకరించారు. ప్రజాసేవపై ఆకాంక్ష, విధులపై చిత్తశుద్ధితో అనతికాలంలోనే ప్రజలు, ఉన్నతాధికారుల మన్ననలు పొందారు. గత రిపబ్లిక్ దినోత్సవాన జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్నీ అందుకున్నారు.

పశువైద్యురాలు కావాలనుకుని..

గీతాంజలి శర్మ స్వస్థలం రాజస్థాన్. తండ్రి యశ్వంత్‌శర్మ నౌకాదళంలో అధికారిగా చేశారు. తల్లి వేదవతిశర్మ శాస్త్రవేత్త. సోదరుడు యశ్‌దేవ్ శర్మ నౌకాదళంలో అధికారిగా ఉన్నారు. గీతాంజలి శర్మ భర్త కుమార్ సౌరభ్ ఐఆర్‌ఎస్ అధికారి. జైపూర్, ముంబయి, ఢిల్లీలో విద్యాభ్యాసం చేసిన గీతాంజలి శర్మ ప్రతి తరగతిలోనూ ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులవుతూ వచ్చారు. పక్షులు, జంతువులంటే ప్రేమ కలిగిన ఆమె పశువైద్యురాలు కావాలనుకున్నారు. సివిల్స్‌లో విజయం సాధిస్తే, ఎందరో ప్రజలకు సేవ చేయొచ్చన్న తల్లిదండ్రుల సూచనను పాటించారు. 2020 అక్టోబర్‌లో ఐఏఎస్ సాధించారు. తన వ్యక్తిత్వం, దక్షతతో ప్రజాసేవలో రాణిస్తున్నారు.

జగనన్న విద్యాకానుక పంపిణీ 92 శాతం పూర్తి

గుంటూరు ఎడ్యుకేషన్: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు జగనన్న విద్యా కానుక స్టూడెంట్ కిట్ల పంపిణీ 92 శాతం మేర పూర్తయింది. జిల్లాలోని 1,095 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 1,16,430 మంది విద్యార్థులకు సోమవారం నాటికి 1,07,115 మంది విద్యార్థులు జేవీకే కిట్లు అందుకున్నారు. పాఠశాలకు రెగ్యులర్‌గా హాజరవుతున్న విద్యార్థులకు కిట్లు సక్రమంగానే పంపిణీ చేయగా, వలసలు వెళ్లిన, ఇతర పాఠశాలల్లో చేరిన విద్యార్థులకు కిట్లు పంపిణీ చేయడంలో ఆటంకాలు ఎదురవుతున్నాయి.

ఏటీఎంలో నగదు పెట్టే సిబ్బంది చేతివాటం

రూ.1.12 కోట్లు పక్కదారి పట్టించిన వైనం

మంగళగిరి: నగరంలో వివిధ బ్యాంకుల ఏటీఎంలలో నగదు పెట్టే సిబ్బంది చేతివాటం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మంగళగిరి పట్టణ పోలీసుల కథనం ప్రకారం.. ఎస్‌బీఐ, బ్యాంక్ ఆఫ్ ఇండియా, యాక్సిస్, ఐడీఎఫ్‌సీ బ్యాంక్‌లలో నగదు పెట్టే కాంట్రాక్ట్‌ను ఇన్ఫోసిస్ సిస్టమ్ లిమిటెడ్ చేస్తోంది. సంస్థ తమ సిబ్బందితో ఆయా బ్యాంకుల ఏటీఎంలలో నగదు పెట్టిస్తుంది. మంగళగిరి తాడేపల్లి నగరంలోని మెయిన్ బజార్, పెదవడ్లపూడి, పెనుమాకలతో పలు బ్రాంచిలలో నగదుని ఆధ్వర్యంలో సిబ్బంది పెడుతుంటారు. నాలుగు నెలలుగా రూ.1.12 కోట్లు నగదు పక్కదారి పట్టించిన సిబ్బంది తమ ఖాతాలలో జమ చేసుకున్నారు. ఏటీఎంలలో పెట్టాల్సిన నగదుకు వినియోగదారులు డ్రా చేస్తున్న నగదుకు తేడా రావడంతో సీఎంఎస్ ఇన్ఫో సిస్టమ్స్ లిమిటెడ్ అధికారులు విచారణ చేపట్టారు. దీంతో సిబ్బంది చేతివాటం వెలుగులోకి వచ్చింది. పూర్తి స్థాయిలో విచారణ చేపట్టిన మేనేజర్ అనిల్ కుమార్ సిబ్బంది చేస్తున్న మోసంపై మంగళవారం పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

రేపటికల్లా పాఠశాలలకు సెమిస్టర్-2 పాఠ్యపుస్తకాలు



ఎండీయూ వాహనం ద్వారా పుస్తకాలను పంపుతున్న ఎంఈఓ-1 వెంకటేశ్వరరావు, ఉర్దూ డీఐ ఖాసిం

గుంటూరు ఎడ్యుకేషన్: ప్రభుత్వ పాఠశాలలకు సెమిస్టర్–2 పాఠ్య పుస్తకాల పంపిణీ ప్రక్రియ రేపటితో పూర్తి కానుంది. గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల పరిధిలోని పాఠశాలలకు ఎండీయూ(రేషన్) వాహనాల ద్వారా 9.49 లక్షల పుస్తకాలు పంపించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. పంపిణీని కలెక్టర్ స్థాయిలో ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటికే ఎంపిక చేసిన 90 పాఠశాలలకు అమెజాన్ పార్శిల్ ద్వారా పుస్తకాలను ప్రయోగాత్మకంగా పంపించారు. తొలుత గుంటూరులోని ప్రభుత్వ పాఠ్య పుస్తక గోదాముకు వచ్చిన సెమిస్టర్–2 పాఠ్య పుస్తకాలను ఉమ్మడి జిల్లాలోని 57 మండలాలకు ఆర్టీసీ కార్గో బస్సుల ద్వారా సరఫరా చేశారు. మండల పరిధిలోని పాఠశాలలకు ఎండీయూ వాహనాల్లో పంపించే బాధ్యతలను ఎంఈఓలకు అప్పగించారు. గురువారం నాటికి పుస్తకాలు పాఠశాలలకు చేరనున్నాయి. విద్యార్థులకు ఈనెల 22న అందించనున్నారు. ఇదిలా ఉంటే పుస్తకాల రవాణాకు అయిన ఖర్చులను ప్రభుత్వం ఎండీయూ వాహనదారులకు చెల్లించనుంది.

లిఫ్ట్ అడిగి.. మృత్యుఒడికి..

ఆటో నుంచి కిందపడి విద్యార్థి దుర్మరణం



రోడ్డు ప్రమాదంలో చనిపోయిన సుప్రీమ్

బల్లికురవ: స్నేహితులతో కలసి ఆడుతూ.. తుళ్లుతూ ఆనందంగా ఆటోలో ఇంటికి వెళ్తున్న ఆ బాలుడు అంతలోనే మృత్యుఒడికి చేరాడు. ప్రమాదవశాత్తూ అదే వాహనం నుంచి కింద పడి తల్లిదండ్రులకు తీరని వేదన మిగిల్చాడు. ఈ హృదయ విదారక ఘటన మంగళవారం సాయంత్రం బాపట్ల జిల్లా బల్లికురవ మండలంలోని కొణిదెన గ్రామంలో జరిగింది. గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన బండి చినజగన్నాథం, భవానీ దంపతులకు నలుగురు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు. ఒక్కగానొక్క కొడుకు సుప్రీమ్(8)ను అల్లారుముద్దుగా పెంచారు. గ్రామంలోని యజ్ఞనారాయణ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మూడో తరగతి చదువుతున్నాడు. మంగళవారం సాయంత్రం పాఠశాల వదలగానే మల్లాయపాలెం గ్రామానికి చెందిన ఆటోలో నాగరాజుపల్లి రోడ్డుకు వెళ్తుండగా కాలనీకి చెందిన 10 మంది పిల్లలు లిఫ్ట్ కావాలని అడిగి ఎక్కారు. ఈ క్రమంలో ఆటో కాలనీ సమీపంలోకి రాగానే సుప్రీమ్ ఇల్లు వచ్చేసిందని ఆటో నుంచి ఒక్కసారిగా దూకి కింద పడటంతో అక్కడికక్కడే చనిపోయాడు. ఘటనా స్థలాన్ని ఎస్ఐ వి.వేమన పరిశీలించారు. వివరాలు సేకరించారు. ఆటో డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. కాలనీలో, పాఠశాలలో విషాద ఛాయలు అలుముకున్నాయి. బాలుడి భౌతికకాయాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

మూత్రపిండం.. గండం

- బయట తిండే చేటు
- పెరుగుతున్న కిడ్నీ వ్యాధి బాధితులు
- ముందుగా గుర్తించకుంటే అనర్థమే
- అప్రమత్తంగా ఉండాలని వైద్యుల హెచ్చరిక





జీజీహెచ్‌లో డయాలసిస్ వైద్యసేవలు పొందుతున్న కిడ్నీ రోగులు

గుంటూరు మెడికల్: ఆధునిక జీవనశైలితోపాటు బయట తిండి ఎక్కువగా తినడం వల్ల ప్రస్తుతం కిడ్నీ వ్యాధి బాధితులు రోజురోజుకూ పెరుగుతున్నారు. నెఫ్రాలజిస్టులూ ఈ విషయాన్ని ధ్రువీకరిస్తున్నారు. అత్యవసరమైతే తప్ప బయట తినవద్దని హెచ్చరిస్తున్నారు. ఆహారపదార్థాలు నిల్వ ఉంచడం, నూనెలు మళ్లీమళ్లీ వినియోగించడం వల్ల వంటలు విషతుల్యమవుతున్నాయని, కిడ్నీ వ్యాధికి దారితీస్తున్నాయని చెబుతున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

అధిక సంఖ్యలో బాధితులు

గుంటూరు జీజీహెచ్ నెఫ్రాలజీ విభాగంలో ముగ్గురు వైద్యులు విధులు నిర్వహిస్తున్నారు. బుధ, శనివారాలు కిడ్నీ వ్యాధికి ఓపీ సేవలు అందిస్తున్నారు. మిగిలిన రోజుల్లో క్యాజువాలిటీలో అత్యవసర కిడ్నీ సమస్యలకు చికిత్స అందిస్తున్నారు. ఓపీలో రోజుకు 60 నుంచి 70 మంది కిడ్నీ రోగులు నమోదవుతున్నట్టు రికార్డులు చెబుతున్నాయి. రోజూ 50 మంది డయాలసిస్ చేయించుకుంటున్నట్టు గణాంకాల ద్వారా తెలుస్తోంది. జిల్లాలో 25 మంది కిడ్నీ వైద్య నిపుణులు ఉన్నారు. వీరి వద్దకు రోజూ సుమారు 30 నుంచి 50 మంది కిడ్నీ వ్యాధి బాధితులు వస్తున్నారు. 20 ఏళ్ళు దాటిన ప్రతి 10 మందిలో ఒకరు కిడ్నీ జబ్బు బారిన పడుతున్నట్టు అంచనా.

కిడ్నీ వ్యాధి లక్షణాలు

- ముఖం, కాళ్లలో వాపులు కనిపిస్తాయి.
- ఆయాసం, అలసట ఉంటాయి.
- ఏకాగ్రత తగ్గుతుంది. ఆకలి మందగిస్తుంది.
- రాత్రివేళల్లో మూత్రం ఎక్కువసార్లు వస్తుంది.
- కొన్ని సందర్భాల్లో సరిగా రాదు.
- మూత్రంతోపాటు రక్తస్రావం, మంట.
- ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే కిడ్నీ వైద్యనిపుణుడిని సంప్రదించాలి.

కొద్దిపాటి జాగ్రత్తలతో సురక్షితం

కిడ్నీ వ్యాధిపై అవగాహన కలిగి ఉండి కొద్దిపాటి జాగ్రత్తలు తీసుకుంటే చాలు మూత్రపిండాలను సురక్షితంగా ఉంచుకోవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు.

- క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి.
- రక్తంలో చక్కెర శాతాన్ని, అధిక రక్తపోటును నియంత్రణలో ఉంచుకోవాలి.
- ఆహార నియమాలు పాటించాలి.
- అధిక బరువును తగ్గించుకోవాలి.
- డాక్టర్ పర్యవేక్షణ లేకుండా ఇష్టానుసారం మందులు వాడకూడదు.
- ధూమ, మద్యపానానికి దూరంగా ఉండాలి.
- పరిమిత ఆహారం దివ్యౌషధం.
- ఉప్పు వాడకం తగ్గించాలి.
- నీటిని ఎక్కువగా తాగాలి.

హైరిస్క్ రోగులు మరింత జాగ్రత్త

బీపీ, షుగర్ ఉన్న వాళ్లను హైరిస్క్ రోగులుగా పరిగణించాలి. వీరికి ఎక్కువగా కిడ్నీ వ్యాధి సోకే ప్రమాదం ఉంది. కీళ్ల నొప్పుల మందులు ఎంతో కాలంగా వాడుతున్న వారు, తరచూగా ఇన్‌ఫెక్షన్ల బారిన పడుతున్న వారికీ కిడ్నీ జబ్బు వచ్చే ఆస్కారం ఎక్కువ. షుగర్ సోకిన ఏడు నుంచి పదేళ్లలో కిడ్నీలు పాడయ్యే ప్రమాదం ఉంది. ఊబకాయం(అధిక బరువు) ఉన్నవారు అప్రమత్తంగా ఉండాలి. వీరు తరచూ కిడ్నీ పరీక్షలు చేయించుకోవాలి. మూత్ర సంబంధిత సమస్యలను సకాలంలో గుర్తించకుంటే కిడ్నీలు పూర్తిగా పాడయ్యే ఆస్కారం ఉంది.

జీజీహెచ్‌లో ఉచితంగా కిడ్నీ వైద్య సేవలు



జీజీహెచ్‌లో రోజూ కిడ్నీ సమస్యలతో చికిత్స కోసం వచ్చేవారి సంఖ్య 60 నుంచి 70 వరకు ఉంటుంది. వీరే కాకుండా ప్రతి రోజూ 50 మందికి పైగా రోగులు డయాలసిస్ చేయించుకుంటున్నారు. ఆస్పత్రిలో కిడ్నీ వైద్యసేవలు నిరంతరం అందుతున్నాయి. గతంలో 23 మందికి ఉచితంగా కిడ్నీ మార్పిడి ఆపరేషన్లు చేశాం. మళ్లీ కిడ్నీ మార్పిడి ఆపరేషన్ల ప్రక్రియ ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నాం.

– డాక్టర్ గొంది శివరామకృష్ణ, నెఫ్రాలజీ అసోసియేట్ ప్రొఫెసర్ గుంటూరు జీజీహెచ్

కిడ్నీ మార్పిడితో ఉపయోగం



బ్లడ్‌గ్రూప్ కలవకపోయినా కిడ్నీ మార్పిడి ఆపరేషన్లు చేసే ఆధునిక వైద్యసేవలు ఇప్పుడు అందుబాటులోకి వచ్చాయి. బ్లడ్ గ్రూప్ కలవని వారిలో ప్లాస్మా ఫెరోసిస్ ద్వారా ఆపరేషన్‌కు ముందుగానే రక్తంలోని యాంటీ బాడీస్‌ను తీసి సర్జరీ చేస్తున్నాం. డయాలసిస్ చేయించుకునే వారికి కిడ్నీ మార్పిడి ఆపరేషన్ చేస్తే ఎంతో ఉపయోగంగా ఉంటుంది. వారి జీవితకాలం 20 ఏళ్లవరకు పొడిగించవచ్చు.

– డాక్టర్ చింతారామకృష్ణ, నెఫ్రాలజిస్టుల సంఘం రాష్ట్ర సెక్రటరీ

చదువుల్లో మరింతగా రాణించాలి..

ప్రముఖ క్రికెటర్ అంబటి రాయుడు



సంజీవయ్యనగర్ నగరపాలక సంస్థ పాఠశాలలో విద్యార్థులతో ముచ్చటిస్తున్న అంబటి రాయుడు

నెహ్రూనగర్: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తు కోసం, వారి చదువుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, ప్రభుత్వం అందిస్తున్న వనరులను సద్వినియోగం చేసుకుని చదువుల్లో మరింత రాణించి ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని ప్రముఖ క్రికెటర్ అంబటి రాయుడు విద్యార్థులకు సూచించారు. మంగళవారం గుంటూరు సంజీవయ్యనగర్‌లోని డాక్టర్ పినపాటి ప్రభుదాస్ నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలను పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న విద్య బోధనలు, మౌలిక వసతులు చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. విద్యార్థుల చదువుల కోసం సీఎం వైఎస్ జగన్ అమ్మఒడి, విద్యాదీవెన, వంటి సంక్షేమ పథకాలు అమలు చేసి పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల అభ్యున్నతికి ఎనలేని కృషి చేస్తున్నారని కొనియాడారు. విద్యార్థులు చదువులతో పాటు, క్రీడల్లో రాణించి తోటివారికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం శివనాగరాజుకాలనీలో నిర్మాణంలో ఉన్న వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్‌ను పరిశీలించారు. 54వ డివిజన్ కార్పొరేటర్ మల్లవరపు రమ్య, కో–ఆప్షన్ మెంబర్ పూనూరి నాగేశ్వరరావు, నాయకులు అగ్గిపెట్టి రాజు, రవిరాజా తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ నాయకులు



చినమట్లపూడికి చెందిన టీడీపీ నాయకులను పార్టీ కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న ఎంపీ మోపిదేవి

రేపల్లెరూరల్: రాష్ట్రంలో జనరంజక పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వాన్ని పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ స్వాగతిస్తున్నారని రాజ్యసభ సభ్యుడు, వైఎస్సార్ సీపీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. నగరం మండలం చినమట్లపూడి గ్రామానికి చెందిన మాజీ సర్పంచి, టీడీపీ నాయకుడు షేక్ కరిముల్లా(చోటు)తో పాటు మరో 50 కుటుంబాల వారు ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య ఆధ్వర్యంలో మంగళవారం ఎంపీ మోపిదేవి వెంకటరమణారావు సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి ఎంపీ మోపిదేవి వెంకటరమణారావు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. వ్యక్తిగత కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ పార్టీని, తనను నమ్ముకున్న వారికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అన్నివేళలా అండగా నిలుస్తారని చెప్పారు. కులాలు, పార్టీలు, మతాలకు అతీతంగా అందిస్తున్న సంక్షేమ పథకాలతో సీఎంకు ఆదరణ పెరుగుతోందని చెప్పారు. నియోజకవర్గంలో నలుమూలల నుంచి పలు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ సీపీలో చేరటమే దీనికి నిదర్శనమన్నారు. రానున్న ఎన్నికల్లో దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీల కోసం కష్టపడిన వారికి తగిన గుర్తింపునిస్తామని చెప్పారు. చినమట్లపూడి గ్రామానికి చెందిన నాయకులు షేక్ ఇస్మాయిల్ అబీబుల్లా, షేక్ జైనుల్లా, షేక్ మస్తాన్‌వలీ, షేక్ బాషా, షేక్ షాదుల్లా, మస్తాన్‌వలీ, షేక్ వలీ, కె.ఆదం, కె.నారయ్య తదితరులు పార్టీలో చేరారు.

24న అయ్యంకి- వెలగా పురస్కారాల ప్రదానం

తెనాలి: గ్రంథాలయ పితామహుడు అయ్యంకి వెంకటరమణయ్య, డాక్టర్ వెలగా వెంకటప్పయ్య స్మారక గ్రంథాలయ సేవా పురస్కార సభ, డాక్టర్ కొలా ఎండోమెంట్ ప్రత్యేక కార్యక్రమం ఈనెల 24న గుంటూరులో నిర్వహించనున్నారు. శ్రీఅన్నమయ్య సేవా సమితి ఆధ్వర్యంలో బృందావన్ గార్డెన్స్‌లోని అన్నమయ్య కళావేదికపై పురస్కారాలు ప్రదానం చేయనున్నారు. అయ్యంకి, వెలగా పురస్కారాలను కృష్ణాజిల్లాకు చెందిన ప్రముఖ గ్రంథాలయ, సామాజిక సేవానిరతులు లేళ్ల వెంకటేశ్వరరావు, నెల్లూరు నివాసి, ప్రముఖ సాహిత్య, చారిత్రక పరిశోధకులు డాక్టర్ కాళిదాసు పురుషోత్తంకు ప్రదానం చేయనున్నట్లు అయ్యంకి–వెలగా పురస్కార కమిటీ కన్వీనర్ పావులూరి శ్రీనివాసరావు తెలిపారు. 'సామాజిక మాధ్యమం– పుస్తక భవితవ్యం'పై ప్రొఫెసర్ కొలా ఎండోమెంట్ ఉపన్యాసం ఉంటుందని చెప్పారు. సభలో మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్, విశ్రాంత ఆచార్యుడు అయ్యంకి మురళీకృష్ణ పాల్గొంటారని వివరించారు.

'నీట్'కు సన్నద్ధ విద్యార్థులకు కౌన్సెలింగ్

గుంటూరు ఎడ్యుకేషన్: నీట్‌లో ర్యాంకు సాధనే ధ్యేయంగా సన్నద్ధమవుతున్న విద్యార్థులకు ఉచిత మెరిట్ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు హైదరాబాద్ దోమలగూడకు చెందిన మెటామైండ్ నీట్ అకాడమీ డైరెక్టర్ మనోజ్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియెట్ బైపీసీ పూర్తి చేసి, నీట్–2024లో ర్యాంకు సాధనే లక్ష్యంగా ఉన్న విద్యార్థులు ఉచిత రిజిస్ట్రేషన్ కోసం 7032264910, 8522958575లో సంప్రదించాలని కోరారు.

TET-DSC
బ్యాచ్ ప్రారంభం 19-07-2023
MSR స్టడీ సర్కిల్
హాస్టల్ వసతి కలదు
9959595984

జీజీహెచ్‌లో పోస్టుల భర్తీకి ప్రతిపాదనలు పంపండి

గుంటూరు మెడికల్: గుంటూరు జీజీహెచ్‌లో ఖాళీగా ఉన్న సుమారు 200 నాలుగో తరగతి ఉద్యోగాల భర్తీకి తక్షణమే ప్రతిపాదనలు పంపించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు మంగళవారం జూమ్ కాన్ఫరెన్స్‌లో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్‌కుమార్‌కు ఆదేశాలు జారీ చేశారు. ఆసుపత్రిలో ఎఫ్ఎన్‌ఓ, ఎంఎన్‌ఓ ఉద్యోగాల ఖాళీల వలన పడుతున్న ఇబ్బందుల గురించి కృష్ణబాబుకు వివరించారు. దీంతో తక్షణమే ప్రతిపాదనలు పంపించాలన్నారు. ఆసుపత్రిలో వైద్య పరికరాల మరమ్మతుల కోసం రూ.20 లక్షలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు పంపించారు. ఆస్పత్రిలో వినియోగంలో లేని వైద్య పరికరాలను తక్షణమే వర్క్‌షాపునకు తరలించాలని, మరమ్మతులకు నోచుకోని వైద్య పరికరాల స్థానంలో కొత్తవి మంజూరు చేస్తామన్నారు. ఆగస్టు 15 కల్లా వైద్య పరికరాల మరమ్మతులు పూర్తి కావాలని ఆదేశించారు.

'నర్సరీ'లలో నాణ్యమైన విత్తనాలు ఉపయోగించాలి

ఉద్యానశాఖాధికారి జనని



ధూళిపాళ్లలో నర్సరీలోని మిరప నారును పరిశీలిస్తున్న ఉద్యానశాఖాధికారి జనని

సత్తెనపల్లి(ముప్పాళ్ల): నర్సరీ నిర్వాహకులు నాణ్యమైన విత్తనాలు మాత్రమే కొనుగోలు చేసి నారు పెంచాలని, రైతులకు నాసిరకం మొక్కలు అంటగడితే నిర్వాహకులపై విత్తన చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని సత్తెనపల్లి డివిజన్ ఉద్యానశాఖాధికారి సీహెచ్ జనని హెచ్చరించారు. సత్తెనపల్లి మండలంలోని ధూళిపాళ్లలోని షెడ్ నెట్ నర్సరీలను మంగళవారం తనిఖీ చేశారు. నర్సరీదారులు, యజమానులు పాటించాల్సిన విషయాలను వివరించారు. నారు పెంచే నర్సరీ చుట్టూ ఇన్‌సెక్ట్ నెట్ ఉండాలన్నారు. ఇన్‌సెక్ట్ నెట్‌కు ఎటువంటి చిల్లులు లేకుండా చూసుకోవాలని కోరారు. డబుల్ డోర్ కచ్చితంగా ఉండాలన్నారు. నర్సరీకి సంబంధించిన రిజిస్టార్‌లో పూర్తి వివరాలు నమోదు చేయాలన్నారు. నర్సరీ లోపల ప్రతి బెడ్ ముందు ఆ బెడ్‌లో పోసిన నారు రకం, వెరైటీని, నాటిని తేదీని మొదలగు వివరాల బోర్డును ఏర్పాటు చేయాలని చెప్పారు. విత్తనాల బిల్లులు, జీఓటీ రిపోర్టు తీసుకోవాలన్నారు. నర్సరీ యజమానులు పెంచే నారుకు, రైతులకు విత్తనంతో పెంచే నారుకు రశీదు పుస్తకాలు విడిగా ఉండాలన్నారు. నర్సరీ యజమానులు ప్రతి ఒక్కరూ లైసెన్స్ కోసం తప్పనిసరిగా ఉద్యాన శాఖాధికారి వద్ద దరఖాస్తు చేసుకోవాలన్నారు. లైసెన్స్ లేకుండా నారు పెంచిన నర్సరీ నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నర్సరీ యజమానులు రెన్యువల్ చేసుకోవాలని సూచించారు.

కుక్కల దాడిలో గాయపడిన విద్యార్థినికి పరామర్శ

మంగళగిరి: వీధి కుక్కల దాడిలో గాయపడిన చిన్నారి మధును ఎంటీఎంసీ కమిషనర్ యు.శారదాదేవి మంగళవారం పరామర్శించారు. నగరంలోని పార్కు రోడ్డుకు చెందిన నాలుగో తరగతి చదువుతున్న తొమ్మిదేళ్ల మధుపై సోమవారం వీధి కుక్కలు దాడి చేసి గాయపర్చిన విషయం విదితమే. నగర వీధుల్లో సంచరించే వీధి కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకుంటామని చిన్నారి కుటుంబ సభ్యులకు హామీనిచ్చారు.

వీధి కుక్కల పట్టివేత..

వీధి కుక్కల సంచారంపై గతంలోనే స్థానికుల నుంచి పెద్ద ఎత్తున ఫిర్యాదులు రాగా నగరపాలక సంస్థ అధికారులు అప్పట్లోనే కుక్కలను పట్టించి కుటుంబ నియంత్రణ చికిత్స నిర్వహించి తిరిగి వాటిని వీధుల్లో వదిలి పెట్టారు. ఈ నేపథ్యంలో మరోమారు వీధి కుక్కలు రెచ్చిపోయి చిన్నారి మధుపై దాడి చేయడంతో తిరిగి నగరపాలక సంస్థ అధికారులు వాటి నియంత్రణకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టారు. కుక్కలను పట్టే ప్రత్యేక బృందాన్ని రప్పించి నగరంలోని ఆయా వీధుల్లో సంచరిస్తున్న దాదాపు 40 వీధి కుక్కలను పట్టించారు.

ఎన్‌డీపీఎస్ ఏపీపీగా సాంబశివరావు



గుంటూరు లీగల్: ఒకటో అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి కోర్టులో ఎన్‌డీపీఎస్(నార్కొటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ పదార్థాల చట్టం– 1985) కేసులకు సంబంధించి స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా గుంటూరు బార్ అసోసియేషన్‌కు చెందిన న్యాయవాది తన్నీరు సాంబశివరావును నియమిస్తూ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ హరీష్ కుమార్ గుప్తా మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. సాంబశివరావు ఈ పదవిలో మూడేళ్లపాటు కొనసాగనున్నారు. బుధవారం బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ నాయకులు, పలువురు ఏపీపీలు, సీనియర్ న్యాయవాదులు అభినందనలు తెలిపారు.

హ్యూమన్ రైట్స్ కౌన్సిల్‌లో ఇద్దరికి స్థానం

తెనాలి రూరల్: హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా తెనాలివాసులు నియమితులయ్యారు. పట్టణానికి చెందిన పల్నాటి నాగరాజు, తుంగ బాలస్వామిలను నియమిస్తూ జాతీయ చైర్మన్ చెన్నుపాటి శ్రీకాంత్ నియామక పత్రాలను మంగళవారం వీరికి హైదరాబాద్‌లో అందజేశారు. తెలంగాణ అధ్యక్ష, కార్యదర్శులు తిరుమలరావు, పల్లంజారు, ఉపాధ్యక్షుడు శ్యాంసుందర్ ఉన్నారు.

సర్వేను పరిశీలించిన జిల్లా సర్వేయర్



సర్వేయర్‌లకు సూచనలిస్తున్న జిల్లా సర్వేయర్ పార్థసారథి

రొంపిచర్ల: మండలంలోని విప్పర్ల గ్రామ పరిధిలో చేపట్టిన జగనన్న శాశ్వత భూహక్కు భూసర్వే పనులను జిల్లా సర్వేయర్ పార్థసారథి మంగళవారం పరిశీలించారు. మూడు సచివాలయాలకు విస్తరించి ఉన్న విప్పర్ల విలేజ్ వైశాల్యం ఎక్కువ అన్నారు. ఈ గ్రామంలో ఎలాంటి అశ్రద్ధ చేయకుండా, పొరపాట్లు జరగకుండా సర్వే చేయాలని కోరారు. ఈ మేరకు సర్వేయర్‌లకు పలు సూచనలు చేశారు. ఆగస్ట్ నాటికి సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా సర్వేయర్ వెంట వీఆర్వో సురేష్, మండల సర్వేయర్ రాంబాబు, విలేజ్ సర్వేయర్ లక్ష్మణ్, జోసఫ్, ఫర్వీణ ఉన్నారు.

రోప్ స్కిప్పింగ్ జిల్లా స్థాయి పోటీలకు ఎంపికలు

తాడేపల్లిరూరల్: రోప్ స్కిప్పింగ్ ఉమ్మడి గుంటూరు జిల్లా స్థాయి ఎంపికలు ఈనెల 22వ తేదీ నిర్వహించనున్నట్లు సంఘం జిల్లా కార్యదర్శి శివ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంటీఎంసీ పరిధిలోని కుంచనపల్లి గీతాంజలి స్కూల్‌లో అండర్– 8, 10, 12, 14, 19 బాలబాలికల ఎంపికలు నిర్వహించనున్నట్లు చెప్పారు. జిల్లా స్థాయిలో ఎంపికైన వారు ఈనెల 29, 30 తేదీల్లో కర్నూలులో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని పేర్కొన్నారు. క్రీడాకారులు ఆధార్‌కార్డు లేదా జనన ధ్రువీకరణ పత్రంతో ఎంపికలకు హాజరు కావాలని చెప్పారు. వివరాలకు 9581274742ను సంప్రదించాలని కోరారు.

పురుగుమందు తాగి వ్యక్తి ఆత్మహత్య



మృతుడి వివరాలు సేకరిస్తున్న పోలీసులు

పర్చూరు (చినగంజాం): మనస్తాపానికి గురైన ఓ వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈఘటన మంగళవారం మండలంలోని అన్నంబొట్లవారిపాలెంలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. మండలంలోని గ్రామానికి చెందిన బొబ్బేపల్లి లక్ష్మీనారాయణ(57) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. మద్యానికి బానిసైన అతడిని ఇంట్లో వారు పట్టించుకోకపోవడంతో మనస్తాపానికి గురయ్యాడు. మంగళవారం మద్యంలో పురుగు మందు కలుపుకొని తాగాడు. కుటుంబ సభ్యుల నుంచి సమాచారం అందుకున్న ఎస్ఐ చెంచుప్రసాద్ ఘటనా స్థలానికి చేరుకున్నారు. లక్ష్మీనారాయణను 108 వాహనంలో గుంటూరు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు తెలిపారు.

యాత్రికుల రక్షణకోసం వాచ్ టవర్ల నిర్మాణం

బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్



సూర్యలంక తీరంలో వాచ్‌టవర్లను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్

బాపట్లటౌన్: యాత్రికుల రక్షణకోసమే సూర్యలంక తీరంలో వాచ్ టవర్లను ఏర్పాటు చేస్తున్నామని జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్ తెలిపారు. సూర్యలంక తీరంలో నూతనంగా నిర్మించిన వాచ్ టవర్లను మంగళవారం ఎస్పీ వకుల్‌జిందాల్ పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ సూర్యలంక సముద్రతీరానికి యాత్రికులు ఎక్కువ సంఖ్యలో వస్తున్నారని, వారి రక్షణ కోసం పటిష్ట చర్యలు తీసుకుంటున్నామన్నారు. అందులో భాగంగా తీరం వెంబడి పోలీస్ సిబ్బంది గస్తీని పెంచామన్నారు. ఫస్ట్ ఎయిడ్ సెంటర్, పబ్లిక్ అడ్రస్సింగ్ సిస్టమ్ ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. సముద్ర తీరంలో గజ ఈతగాళ్లను నియమించామన్నారు. ఇటీవల కాలంలో అనేక మంది యాత్రికుల ప్రాణాలను వారు కాపాడారన్నారు. సముద్ర తీరంపై మరింత నిఘా ఉంచి యాత్రికుల రక్షణకు మెరుగైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. సూర్యలంక సముద్రతీరం వెంబడి మూడు వాచ్ టవర్‌ల నిర్మాణానికి ఇటీవల శంకుస్థాపన చేశామన్నారు. ప్రస్తుతం టవర్‌ల నిర్మాణం పూర్తి కావస్తుందన్నారు. వాటిని పరిశీలించి అధికారులకు పలుసూచనలు చేశామన్నారు. పస్తుతం ఉన్న సాంకేతికతను అనుసంధానం చేస్తూ వాచ్‌టవర్‌ల నిర్మాణం జరుగుతుందని, వీటి ద్వారా యాత్రికులకు మెరుగైన సేవలు అందించవచ్చన్నారు. ప్రస్తుతం పనులు వేగంగా జరుగుతున్నాయని, త్వరలోనే వాటిని ప్రారంభిస్తామన్నారు. బాపట్ల డీఎస్పీ టి.వెంకటేశులు, బాపట్ల మెరైన్ సీఐ జి.సుబ్బారావు, ఎస్‌బీ సీఐ ఎ.శ్రీనివాస్, వెల్ఫేర్ ఆర్ఐ బి. శ్రీకాంత్ నాయక్ పాల్గొన్నారు.

మాతృ మరణాలపై సమీక్ష



వైద్యాధికారులతో సమీక్షిస్తున్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్.విజయమ్మ

బాపట్ల అర్బన్: బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో మంగళవారం మాతృ మరణాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.విజయమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జూలై 2023 మాసంలో జరిగిన చీరాల అర్బన్ అప్పర్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో సంభవించిన మాతృ మరణం పై సమీక్షించి వైద్యాధికారి, ఆరోగ్య సిబ్బందిని, కుటుంబ సభ్యులు విచారించారు. సమీక్ష సమావేశంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు, డీసీహెచ్ ఎస్.కుమార్, డాక్టర్ సునీత, జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ రోహిణి శ్రీ,, డాక్టర్ కృష్ణారావు, పాపరాజు, తోట వైద్యాధికారి డాక్టర్ మనీష్ నంద, తదితరులు పాల్గొన్నారు.

జలజీవన్ మిషన్ పేదలకు వరం

నరసరావుపేట: జిల్లాలో ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించడం ద్వారా తాగునీటి సమస్య లేకుండా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి పేర్కొన్నారు. కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం జలజీవన్ మిషన్ పథకంపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించిన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, జాయింట్ కలెక్టర్ ఏ శ్యామ్‌ప్రసాద్ హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ చేపట్టిన పనులు పూర్తి చేసి ప్రజలకు తాగునీటిని అందించే ప్రక్రియ చేపట్టాలని ఆదేశించారు. ఇప్పటి వరకు పనులు ప్రారంభం కాని వివరాలను తెలుసుకొని వెంటనే పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎంపీ లావు మాట్లాడుతూ చేసిన పనులకు సంబంధించి గుత్తేదారులకు జలజీవన్ మిషన్ పెండింగ్ బిల్లులు విడుదల అయినట్లు చెప్పారు. మిగిలిన పనులు వేగవంతం చేయాలని కోరారు. తాగునీటి సరఫరా, నాణ్యతలపై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కలిగించాలని సూచించారు. వినుకొండ నియోజకవర్గంలో ఎంపీ నిధులు, సీఎస్ఆర్ నిధుల నుంచి మంజూరు చేసిన ఆర్ఓ ప్లాంట్స్‌ను ఆగస్టు 15లోగా పూర్తిచేయాలని చెప్పారు. జిల్లా గ్రామీణ నీటి సరఫరా ఇంజినీర్ సురేష్ పాల్గొన్నారు.

క్రమశిక్షణ, జవాబుదారీతనం కోసమే బదిలీలు

- పల్నాడు ఎస్పీ రవిశంకర్‌రెడ్డి
- 16 మంది ఏఎస్ఐలకు స్థానచలనం



బదిలీ కౌన్సెలింగ్‌లో సిబ్బంది అభిప్రాయం తీసుకుంటున్న జిల్లా ఎస్పీ రవిశంకర్‌రెడ్డి

నరసరావుపేట: పోలీస్ సిబ్బంది విధి నిర్వహణలో క్రమశిక్షణ, పారదర్శకత, నిష్పక్షపాతం, జవాబుదారీతనం కోసం బదిలీల ప్రక్రియ చేపట్టినట్లు జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో కౌన్సెలింగ్ ద్వారా బదిలీల ప్రక్రియ చేపట్టారు. జిల్లాలోని వివిధ పోలీస్‌స్టేషన్లో పనిచేస్తూ ఐదేళ్లు పూర్తి చేసుకున్న 16 మంది ఏఎస్ఐలు, 23 మంది హెడ్‌కానిస్టేబుళ్లు, 63 మంది కానిస్టేబుళ్లను బదిలీచేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయా స్టేషన్లలో ఉన్న ఖాళీలను బట్టి, పోలీస్ సిబ్బంది యొక్క ఆరోగ్యం, కుటుంబ సమస్యలను పరిగణనలోకి తీసుకుని సీనియారిటీ ఆధారంగా సాధ్యమైనంత వరకు వారు కోరుకున్నచోటికే ఈ బదిలీలను చేయడం జరిగిందన్నారు. వారు కోరుకున్న ప్రదేశానికి బదిలీ చేయడం ద్వారా వారి పని సామర్థ్యం కూడా పెరుగుతుందని ఆశిస్తున్నామని చెప్పారు. ఈ బదిలీల ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు, నిబంధనలు ఆధారంగా నిర్వహించినట్లు వెల్లడించారు. కౌన్సెలింగ్‌లో ఏఆర్ అదనపు ఎస్పీ డి.రామచంద్రరాజు, క్రైం అదనపు ఎస్పీ ఎస్‌కే చంద్రశేఖర్ పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

■ జీనియస్ కాలేజ్ ఆఫ్ పారామెడికల్ సైన్సెస్ కోర్సులు: D.M.P.H.A, D.M.L.T, D.A.N.S, D.R.G.A, అర్హత: ఇంటర్ పాస్, కాలపరిమితి -2 సం॥ (E.M) సంప్ర: ప్యాడిసన్‌పేట, తెనాలి. 9491664920

■ సెయింట్‌పీటర్స్ MPHW(F) ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ కోర్సులు: ANM (నర్సింగ్ కోర్స్) 2సం॥, అర్హత: ఇంటర్ పాస్, వ:17-30సం॥, SC,ST,BCలకు 35 సం॥ ఉచిత విద్య, హాస్టల్ వసతి. 9652998050

DISTANCE EDUCATION

■ ఇంటర్ ఫెయిలయ్యారా ! చింతించవద్దు - Join Inter One Sitting. Govt. Recognised Board. Exams : October - 2023. (C) Vijayawada : 89774 25849, 91333 40140

SPOKEN ENGLISH

■ ఇంగ్లీషు 60 రోజులలో 60 గంటల్లో ఆన్‌లైన్ క్లాసులు వాట్సాప్ ద్వారా మీ ఇంటివద్దనే మాట్లాడండి. రేపటి నుండి 5 రోజుల ఫ్రీ క్లాసులకు హాజరు కండి. ప్రామాణిక, గుంటూరు. 9440539029

PARAMEDICAL

■ ప్రభుత్వ గుర్తింపు కలిగిన పారామెడికల్ డిప్లొమా కోర్సులకు 2023-2024 సం॥నకు అడ్మిషన్లు జరుగుచున్నవి. DMLT (మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ) DOA (ఆప్తాల్మిక్ అసిస్టెంటు), DRGA (రేడియోగ్రాఫిక్ టెక్నీషియన్) అర్హత: ఇంటర్, స్కాలర్‌షిప్ సౌకర్యం కలదు. పరమేశ్వరి కాలేజ్ ఆఫ్ పారామెడికల్ సైన్సెస్, ఒంగోలు. ✆ 72075 55888, 98408 24225

REAL ESTATE

FLAT FOR SALE

■ గుంటూరు రాజేంద్రనగర్ 1st లైన్ గోట్టిపాటి కళ్యాణమండపం రోడ్‌లో గల శ్రీలక్ష్మి భీమేశ్వర అపార్ట్‌మెంట్ నందు 2వ అంతస్తులో 2 బెడ్రూం ఫ్లాట్ (1175 చ.అ. క్రింద కామన్ 45 గ. స్థలం) కలదు. 9966347789, 9440670595

PLOT FOR SALE

■ Gunturసిటీ,JKCరోడ్, అదితి అపార్ట్ మెంట్స్ /RTO ఆఫీస్‌కి దగ్గరలో ఇన్వెస్టర్స్‌కి, బిల్డర్స్‌కి ఉపయోగపడే 898చ॥గ॥లు స్థలము అమ్మబడును. డైరెక్ట్ పార్టీస్. సంప్ర: 6309763997

SERVICES

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299

■ బంగారం బ్యాంకులలో ఇతర సంస్థలలో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 9912105656

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999

■ బంగారము బ్యాంకులలో, ఇతర సంస్థ లలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్ సంప్ర ✆ 81818 97978

■ బంగారం బ్యాంకులలో ఇతర సంస్థలలో ఉన్నవి ఈ రోజు ఆన్‌లైన్ ధరకు కొనబడును. స్పాట్ క్యాష్ (100% జెన్యూన్) సంప్ర: ✆ 945 945 3338

WANTED

■ డేటాఎంట్రీ టెలికాలింగ్ ఫిమేల్ స్టాఫ్ కావలెను. సం॥ ఆదాయం 1,50,000/- నుండి 4 లక్షలు. ఆఫీస్ వర్క్ మ్యారేజ్ బ్యూరో నందు Q:ఇంటర్ పైన, గుంటూరు టౌన్ JKC Road. ✆8297547666, 9397979740

■ మా ఫ్యామిలీ రెస్టారెంట్ నందు నాన్‌వెజ్ వంట మాస్టారు కావలెను. భోజనం+ వసతి+ ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. 8309295896, 8142038308

■ హోటల్ సిద్ధార్థ 4/2 బ్రాడీపేట గుంటూరులో పనిచేయుటకు అనుభవం గల స్టివార్డ్స్, కెప్టెన్స్ కావలెను. జీతం: 12,000 -15,000. 9063497899, 9246769769

■ గుంటూరు పేరేచర్లలోని ప్రముఖ పారిశ్రామిక సంస్థలు, వడ్లమూడి సమీపంలోని ప్రముఖ మిల్క్ డైరీలో మా సంస్థ తరుపున పనిచేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ గార్డ్స్ మరియు సెక్యూరిటీలో అనుభవం ఉన్న ఫీల్డ్ ఆఫీసర్స్ కావలెను. సూపర్‌వైజర్ అర్హతలు: 30-45సం॥ ఇంటర్ /డిగ్రీ, ఎత్తు: 05.06 పైన రిటైర్డ్ ఆర్మీ, పారా మిలటరీ వారికి ప్రాధాన్యత. గార్డ్ అర్హతలు: 23-45 సం॥,10th ఎత్తు: 05.05పైన బేటర్ యాక్ట్ ప్రకారం జీతం. ఉదయం 11గం॥ నుండి మీ ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో సంప్ర॥ సత్యా ఇన్వెస్టిగేషన్ & సెక్యూరిటీ సర్వీసెస్, బృందావన్‌గార్డెన్స్, ప్యారడైజ్ రెస్టారెంట్ ప్రక్కన, గుంటూరు. 7095125556, 0863-2351838

■ ప్రముఖ యాడ్ ఏజెన్సీ నందు పనిచేయుటకు ఫొటోషాప్, కోరల్‌డ్రా, 3D యానిమేషన్, డిజిటల్ డిజైనర్స్, ఆర్ట్ డిజైనర్స్, కాపీ రైటర్, క్రియేటివ్ హెడ్ కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. 9988898393

■ గుంటూరు ఓల్డ్ క్లబ్‌రోడ్‌లోని ఆపిల్ డెంటల్ కేర్ లో పనిచేయుటకు అసిస్టెంట్ కావలెను. జీతం: 8500/- సంప్ర॥ 9391582589

■ HDFC / ICICI / Kotak / AXIS వంటి ప్రవేటు బ్యాంకులలో కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగాలు కలవు. వ:40సం॥లోపు, జీ:21500 ✆7671027880 GNT,Vijayawada

■ గుంటూరు, బోయపాలెం, మార్టూరు సమీపంలో గల ప్రముఖ స్పిన్నింగ్ మిల్స్‌లో సెక్యూరిటీగార్డ్స్ M/F కావలయును. ఉచిత వసతి సబ్సిడీ భోజన సదుపాయం గలదు. వెంటనే సంప్రదించండి. 9848091341, 9966701327

■ న్యూ బ్రాంచ్ ఆఫీస్‌లో టీమ్ లీడర్స్ రిటైర్డ్ గృహిణులు, స్టూడెంట్, నిరుద్యోగులు అర్జెంటుగా జాయిన్. P/T:18500, F/T:23500, Work with team ✆9703749842

■ Wanted Qualified and Experienced Female Telecallers to Work in a Reputed Organization at Guntur. Attractive Salary. Cont: 9848134894

■ నరసరావుపేట స్టేషన్‌రోడ్ లోని Madras Premium Coffeeలో పనిచేయుటకు ఆసక్తి కలిగిన యువతీ/ యువకులు కావలెను. 8గం॥ డ్యూటీ, జీతం: 11000/- ✆ 8409989998, 8885995995

■ బ్రాడీపేట 4/9లోని సామ్‌సంగ్ సర్వీస్ సెంటర్ నందు పనిచేయుటకు CCO స్టోర్ ఇన్‌చార్జ్ కావలెను. సంప్ర॥ 9396222998, 9700888839

■ We are Seeking Trained Teacher For 10th Maths (Part or Full Time For A Reputed School Chirala. Ph ✆ 98035 44555

■ Wanted Sales executives for NEXA Car Showrooms in Tenali, Guntur & Narasaraopet. Experience/ Freshers in sales can apply. 9100787054

■ ప్రముఖ సంస్థకు మాయొక్క మొబైల్ ద్వారా సమాచారం పంపుతూ వారం వారం అధిక ఆదాయం సంపాదించుకోండి. మీ అడ్రస్ వాట్సప్ చేయండి. 88854 86421

■ స్టార్ హోమ్‌కేర్ HYD వృద్ధులకు, పేషెంట్లకు సేవ చేయుటకు జీఎన్ఎమ్, ఇంటి / వంట పనికి స్త్రీ/పు కావలెను. జీతం : 16,000/- టూ 30,000/- రూ+భో ఉచితం. ఫోన్ : 94904 82881, 94904 62881

సాక్షి క్లాసిఫైడ్స్
గుంటూరు ఎడిషన్
రూ.475/- మాత్రమే (4లైన్లు)
ప్రతి అదనపు లైను రూ.100/- మాత్రమే
ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం
(ప్రతి ప్రకటనకు G.S.T. 5% అదనం)

ఈ పేజీలో ప్రకటనల కొరకు సంప్రదించండి
గుంటూరు
97030 13015
97034 67843
92904 02000

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని పరిశీలనగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరుతున్నాము. ప్రకటనదారుల విధివిధాలు లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఇండియన్ బ్యాంక్
Indian Bank
BANKING THAT'S TWICE AS GOOD
బ్రాడీపేట బ్రాంచి, పి.బి.నెం.225, డి.నెం. 5-37-57, 4/1, బ్రాడీపేట, గుంటూరు-522002.

APPENDIX-IV-A [See Provision to rule 8(6)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)తో చదువుకునే నిబంధన క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన

1) మెస్సర్స్ స్మార్ట్ లివింగ్ (ఋణగ్రహీత), యజమాని: కోటపల్లి వంశీకిషోర్, 2) శ్రీ కోటపల్లి వంశీకిషోర్ (ఋణగ్రహీత/తనఖాదారు), తండ్రి: కోటపల్లి రాధాకృష్ణమూర్తి, 3) శ్రీ కోటపల్లి సురేష్ (హామీదారు/తనఖాదారు), తండ్రి: కోటపల్లి రాధాకృష్ణమూర్తి మరియు 4) శ్రీమతి కోటపల్లి ఆదిలక్ష్మి (హామీదారు / తనఖాదారు) [illegible] ది.17.07.2023 తేదీనాటికి రూ.2,94,21,008/- [illegible] ది.23.08.2023 తేదీన "ఎక్కడ ఉన్నది అలాగే" "ఎక్కడ ఏమి ఉన్నదో అది" మరియు "ఉన్నది ఉన్నట్లుగా" [illegible]

ఆస్తి యొక్క వివరములు

ఆస్తి నెం.1: [illegible] గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ జిల్లా, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా, పాత వార్డు నెం.3, న్యూ వార్డు నెం.4, బ్లాక్ నెం.3, అసెస్‌మెంట్ నెం.10244, టి.ఎస్.నెం.206, అరండల్‌పేట, 12వ లైన్, 2వ క్రాస్ రోడ్డు, డోర్ నెం.6-21-1, నందు 250 చ.గ॥ [illegible]

[illegible]

ఆస్తిపై ఎన్‌కంబరెన్స్	బ్యాంకుకు తెలిసినంత వరకు ఏమిలేవు
రిజర్వుధర	రూ.3,66,61,000/-
ధరావతు మొత్తం	రూ.36,67,000/-
బిడ్ పెంపుదల మొత్తం	రూ.25,000/-
ఇ-వేలం యొక్క తేదీ మరియు సమయం	తేది: 23.08.2023, సమయం: ఉ॥ 10.00 గం॥ల నుండి మ॥ 02.00 గం॥ల వరకు
ఆస్తి ఐడి నెం.	IDIB6045876244A

[illegible] MSTC లిమిటెడ్ వెబ్‌సైట్ (www.mstcecommerce.com) [illegible] ibapiop@mstcecommerce.com [illegible] ibapifin@mstcecommerce.com [illegible] https://ibapi.in [illegible] 18001025026 మరియు 011-41106131 [illegible] https://ibapi.in మరియు www.mstcecommerce.com [illegible]

తేది: 18-07-2023, ప్రదేశం: బ్రాడీపేట | సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్